


# సౌందర్యము

చంద్రసోంబాబు

మూడేళ్ల క్రితం

ఒకరోజున—

—దాసు చంద్రం హోటల్లో కాఫీ త్రాగి రోడ్డు మీదకొచ్చి నించున్నాడు. అప్పుడు పదికి పది నిముషాలు తక్కువగా వుంది బ్రైవేము.

కాలేజీగేటు దగ్గరకి నడిచిన దాసు ఒకసారి ఆశగా పరాసుపేట రోడ్డుకేసి చూశాడు. పచ్చటి రంగులో సిరెండలో మెరుస్తూ అంబాసిడర్ కారొకటి వస్తోంది.

ఆ కారు రంగనాథరావుగారిది. ఆ కారులో అదే కాలేజీలో చదివే వాళ్లమ్మాయి మంజుల వుంటుంది. వారికి ఒక కూతురిగా పుట్టడంచేత అతి గారాబంగా పెరుగుతోందా వరాలచిట్టి. ఆ విషయం తెలిసిన ప్రిన్సిపాలుగారు అపిల్ల 'కా' అంటే 'కా' 'కీ' అంటే 'కీ'గా నడుచుకొంటారు (అఫ్ కోర్స్ బంధుత్వంకూడా లేకపోలేదు)

మంజుల మాటాడితే చాలు అనుకొనే ఆడపిల్లలు ఆ కాలేజీలో వున్నారు.

నిజానికి గొప్పింటి ఆడపిల్లగా పుట్టడమే ఒకవరం. అందమైన ఆ వాతావరణంలో పెరిగే ఆ పిల్ల సహజమైన అందంతోపాటు—ఆ అందం మరికొంచెం ఈ ప్రపంచంవల్లో, ఇంకొంచెం స్టేటస్ వల్లో పెరిగిపోయి ఒక దేవతలా వెలిసిందని చెప్పడం అతిశయోక్తికాదు.

కారులో వెళ్లే ఆడపిల్ల అందంగా వుంటుంది. ఆ కారుకి ఒక మేడవుంటే ఆ మేడలో ఆ ఆడపిల్ల వుంటె అతి సుకుమారంగా వుంటుందనే రూలు మంజుల పట్ల నిజమయింది. ఇన్ని హంగుల మధ్య పెరిగే ఆడపిల్ల మంజులకి ఇతరత్రా మరికొన్ని అందమైన అర్హతలుకూడా వున్నాయి.

ఆమెకి డాన్సువచ్చు. పాటలు పాడగలదు. మగపిల్లలతో చొరవగా మాట్లాడే నేర్పు వుంది. పాశ్చాత్య నాగరికతమీద అమితమైన మక్కువా, ప్రవేశమూ గలదు. విదేశాలకు వెళ్లాలన్న తలంపుకూడా ఆమెకున్నది.

ఆపిల్ల కోరికల్లోగానీ అపిల్ల పెరిగే పద్ధతుల్లోగాని 'వికారం' వుండడానికి వీల్లేదు. ఇంత వరాలచిట్టి చదివేక్లాసు— 'పి. యు. సి' మాత్రమే!

—గేటుదగ్గర నించున్న దాసుని ఈసడించుకొన్నట్టు ఆ కారు గేటుదాటి వెళ్లిపోయింది. దాసుకి లిప్తపాటులో లభించిన అదృష్టమా అన్నట్టు ఆ కారులో వున్న మంజుల తళతళ మెరిసిపోయిందప్పుడు. రోజూ అక్కడ నించుని వుండడం నెలరోజులుగా ఆపిల్ల గమనించక పోలేదు.

సరిగ్గా అదే సమయంలో దాసుతో చదివే సుబ్బారావు అక్కడ ప్రత్యక్షమయ్యాడు. దాసుభుజం తట్టి సుబ్బారావన్నాడు'

'ఆకారోని పిల్లనెవరనుకొంటున్నావ్ దాసూ! సాక్షాత్తు మంజులాదేవి! ఘనత వహించిన రంగనాథరావుగారి గారాబు పట్టి. అసాధారణమైన సమయాల్లో రెచ్చిపోయి కాల్చివేయగల ధీరుడా రంగనాథరావు. పళ్లు దగ్గరుంచుకోడం శ్రేయస్కరం దాసూ! బుద్ధిమంతుడిగా పేరు సంపాదించేవ్. వెళ్లిపో! ఆపేరును పాడుచేసుకోకు'

దాసుకి సుబ్బారావు జూటుట్లో కివి వినిపించింది.

దాసు ఏమీ మాట్లాడలేక పోయాడు. గబగబ అడుగులు వేశాడు. వెనకనించి సుబ్బారావుమాటలు యింకా చెవుల్లో గుచ్చుకుంటూనే వున్నాయి.

'పిచ్చివెధవ! వీడికక్కడ ప్రేమ కావల్సొచ్చింది. వీడేమైనా రాజ కుమారుడా? తోటరాముడా? _ అంగులోపూ

లంకెవాడరావు గారమ్మాయి కూడా విషయమే కనక నలుగురికీ తెలిస్తే రాస్కెల్ నల్లిలా వాడిపోగలడు.'

సుబ్బారావుదవడ పగలకొట్టాలన్నంత కోపం వచ్చింది దానుకి. ఆ తర్వాత ఏడుపూ వచ్చింది. సుబ్బారావుని చేయి చేసుకోడం తెలివితక్కువే అవుతుంది. క్లాసుకి వెళ్ళ మనసు కాలేదు.

కారిడార్ దగ్గర నుంచుంటుంటే ఆడపిల్లలు చేరిపోయి ఏవిటో మాట్లాడుకుంటున్నారు. విద్యార్థుల్ని తిరిగేస్తూ చాలామంది స్టూడెంట్స్ క్లాసు వరండాల్లో నించుని వున్నారు.

ఆఖరిగంటకి చేరాడు దాసు. గదిలో హాస్టల్లు పగటి పాసిపోయి రాజకుమారుడు గురించి ఆలోచన చేశాడు.

— దానుకి ఆ రాత్రికూడా నిద్రపట్టలేదు. చేతిలోవున్న పుస్తకం గాలికి పేజీలు రెపరెప కొట్టుకుంటున్నాయి. బుర్రలోకి ఒక్క అక్షరంకూడా పోడం లేదు.

సుబ్బారావు అసహనంగా వెటకారంగా నవ్వు కట్టడానికి కారణం అర్థంకావట్లేదు.

[illegible] కొన్నాడు.

సన్నగా, ఎర్రగా, పొడుగ్గా... తను అందమైనవాడే. ఆ సంగతి చాలామంది నోటిమీదుగా విన్నాడు తను. దానుకి చిత్రమైన ఆలోచన కలిగింది అతనికి. పక్కలో కూర్చుని మంజులనిగురించి తియ్యగా ఆలోచించాలనిపించింది. గదిలోని రైటాప్ప రాశాడు. కిటికీలోంచి వెన్నెల గదిలోకి వస్తోంది.

వెన్నెల మంజులలాగా అందంగా కనబడింది దానుకి.

కళ్ళముందు మంజుల నాట్యం చేస్తున్నట్టుంది.

దానుకి అమ్మన్నా, నాన్నన్నా, అక్కయ్యన్నా ప్రాణం. అలాగే అతనికి వెన్నెలన్నా, సముద్రమన్నా ఇష్టం. వీటన్నిటిని మించి అతను మంజులని ప్రేమించాడు. మంజుల తనది కాకపోతే తను ఏమైపోతాడో కూడా తెలీదు.

దాసు ఒంటరిగా వున్నప్పుడు చిత్రమైన కథలు అల్లుతుంటాడు.

ఆ కథలో నాయికగా మంజులకి రూపకల్పన చేస్తాడు. చల్లని వెన్నెల రాత్రి, ఒక అంతఃపురంలో మంజులతో తను...

అలని నిజంగా భావించుకొంటాడు దాసు.

అప్పుడు చిత్రమైన అనుభూతిని పొందుతాడు.

కల చెదిరిన తర్వాత తనని తాను తిట్టుకోడంకూడా పరిపాటేను.

అందం ఒక్కటే మగాడికి క్వాలిఫికేషన్ కాదు. ఇంకా మగాడికి వుండవలసినవి --ఒకమేడ — కారూ, నౌకర్లూ ఖర్చు పెట్టడానికి చేతినిండా డబ్బు. ఇన్ని హంగులున్న రోజున మంజులలాంటి దేవత లక్ష్మీదేవిలా తన ఇంట్లో అడుగు పెట్టేందుకు సిద్ధంగా వుంటుంది.

మంజులకోసం దాసు ఏమైనా చేస్తాడు. సముద్రంలో దూకమన్నా దూకేస్తాడు.

— దాసు ఆలోచన చెదిరింది.

కలెక్టర్ ఆఫీసులో పన్నెండు గంటలు కొట్టారు. దాసు చేతిగడియారం పన్నెండు గంటలు చూపుతోంది.

— నిద్ర రావడంలేదు.

శీతగాలి రివ్వున వీస్తోంది. సిగరెట్టు వెలిగించాడు: బయట మంచు కురుస్తోంది.

కిటికీ ప్రక్కనున్న మాలతీతీగ తన పూల పరిమళాన్ని వెదజల్లుతోంది. వెన్నెలని తోడు తెచ్చుకుని పరిమళం దాసుని వెర్రివాణ్ణి చేస్తున్నాది.

మనుషుల్ని—వాళ్ళ మనసుల్ని చదివే. అందరి మంజులగా; అలా చూస్తూ ఇంకా ఎంతోకాలం వుండలేడు తను. కిటికీలోంచి సిగరెట్టు పీకని బయటకు విసిరి చిన్న బల్లమీద వున్న కూజాలో నీళ్ళు గ్లాసులోకి వంపుకొని గడగడ త్రాగేశాడు.

గదిలో లైటు వెలిగించాడు. టేబిల్ మీద జవాబుల రికార్డు వుంది. ఒకషీటు తిరగేశాడు. 'షెర్క్లా' బొమ్మ కనబడింది. అప్పుడు దాసు మనసులో సుబ్బారావు మెదిలాడు.


* * *

లైబ్రరీ దగ్గర మంజులతో సుబ్బారావు ఉత్సాహంగా మాట్లాడుతున్నాడు. అతనిప్రక్కనే కాలేజీ ప్రెసిడెంటు శ్రీనివాసరావు వున్నాడు. అది చూసిన దాసు చాలా బాధపడిపోయాడు.

'మంజులా! నీలాంటి దేవత సుబ్బారావుతో మాట్లాడ్డం నే సహించలేను. సుబ్బారావు నాతోనే చదువుతున్నాడు. నాకు వాడు ఫ్రెండ్. కాని మధ్యమధ్య నా ఆనందాన్ని లాక్కోవటం వాడికో సరదా. కనక నాకు తెలిసినంతగా వాడి దుర్మార్గం గురించి నీకు తెలీదు. క్లాస్‌మేట్స్ కాడు వాడు. వాడు నాటకాలరాయుడు. అసలు వాడితో మాట్లాడకు!'

— పోత ప్రక్కనే వున్న శ్రీనివాసరావు గురించి చెప్తాను విను.

ఆ శ్రీనివాసరావు వాళ్ళనాన్న మాజీ యమ్మెల్యే.



వాళ్లనాన్న పెద్దంతుల్ని ఆచరణలో పెట్టే నిమిత్తం తన జాతకాన్ని, తెలివిని పరీక్షించుకొనే నిమిత్తంగా కాలేజిలెక్షన్లో రాజారావు (ఒక మంచిమనిషి) మీద పోటీ చేశాడు. మాయచేసి రాజారావుని ఎవరికీ తెలీకుండా మూసేశాడు. వీడికి చెప్పుకొనేందుకు మంచి స్నేహితుడెవరూ లేరు. 'మంచితనం' అంటే టాక్సనమీలో ఒక ఫామిలీ అంటాడు ప్రూఫ్ దాసు దిగులుగా. ఈ మాటలన్నీ మనసులోనే అనుకున్నాడు.

మంజుల దర్శనాగ్రహంకోసం అందమైన ఉద్యానవనంలో దాసు ఆమె మేడ వైపుకి మెల్లిగా వెళ్లేవాడు. మంజుల గార్డెన్‌వర్క్ చేస్తూ వనకన్యలా దర్శనమిచ్చేది. దాసు తారట్లాడడం గ్రహించిన మంజుల అతని మనసుని చదివిన దానిలా నవ్వుకొనేది.

—కల్చరల్ వీక్‌లో మంజుల డాన్సు చేస్తోందని తెలిసింది దాసుకి.

దాసు ఆడిటోరియంలో కాలుపెడుతుంటే సుబ్బారావడిగాడు.

'ఏరా దాసూ! మంజులడాన్సు చూద్దామని కొచ్చేవా?'

'ఏ రాకూడదా?' కసిగా అడిగాడు దాసు.

'గురుడికి కోపం వచ్చినట్టుంది. చూడరా బాబు చూడు. నివ్వొద్దనడానికి నేనెవర్ని' అసహ్యంగా నవ్వేసి అక్కడ్నుంచి వెళ్లిపోయాడు.

—తెరలేచిన తర్వాత రంగుదీపాలమధ్య వేదికపైన నించునివున్న మంజుల సాక్షాత్తూ దేవలోకంనించి దిగివచ్చిన దేవతే అన్నట్లు అక్కడ చేరిన సమూహాన్ని భ్రాంతి కొల్పింది.

విస్మయం చెందుతూ చిన్న పెద్దా అందరూ ఆ దేవతమీద దృష్టిని నిలిపారు.

కూచిపూడి భామాకలాపంలో సత్యభామ విరహాన్ని అపురూపంగా ప్రదర్శించింది.

ప్రదర్శన ముగిసింది. ఆరోజా ఫంక్షన్‌కి శ్రీ రంగనాథరావుగారే అధ్యక్షత వహించడం మరో విశేషం. దాసు కాళ్లు అనుకోకుండా గ్రీన్ రూంవైపుకు దారితీశాయి.

అక్కడ మంజులచుట్టూతా చాలా మంది మూగి వున్నారు. సుబ్బారావు ఫ్లాస్కులోంచి కాఫీ కప్పులోకి పోసి అందిస్తున్నాడు. శ్రీనివాసరావేదో ఇంగ్లీషులో మాట్లాడాలని ఉబలాట పడుతున్నట్టు పసిగట్టాడు దాసు.

ఆ వాతావరణం దాసుకి బొత్తిగా నచ్చలేదు. అందువల్ల దాసు అక్కడ నుంచి వెనక్కి తిరిగాడు.

వెనక గజ్జెల చప్పుడు.




దాసు వెనక్కి తిరిగి చూడాలనుకున్నాడు. 'దాసుగారూ!' అన్న పిలుపు విన్నాడు గనక దాసు వెనక్కి తిరిగాడు. మంజుల చాలా దగ్గరగా నించుని వున్నది. చేతిలో పూలగుత్తి వున్నది.

మంజుల మెత్తగా నవ్వి అన్నది.

'వచ్చినవారు వచ్చినట్టు వెళ్ళిపోతున్నారు' మీరేం చెప్పరా 'అభినందనలూ' అలాటిమాట లేవన్నా'

మంజుల చొరవకి దాసు సిగ్గుపడ్డాడు.

'మిమ్మల్నిగురించి నాకు తెలుసు దాసుగారూ!'

దాసు మాటాడలేదు సుబ్బారావు, శ్రీనివాసరావూ, ఇంకా మరికొందరు ఈ విడ్డూరం అర్థం కాక తెల్లబోయి చూస్తున్నారు

మంజుల మెత్తగా అన్నది.


మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL 327 TEL

వాయిదా చెల్లింపు పద్ధతిన నెలకు రు. 10 కట్టి ట్రాన్సిస్టర్ పొందండి!


"నేషనల్ 70" క్రొత్త జపాన్ మోడల్ ఆకర్షణీయమైనది, నాణ్యమైనది. డయల్‌లైట్‌గల ఆల్‌వరల్డ్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్. ప్రతి గ్రామానికి పట్టణానికి పంపగలం. వ్రాయండి.
YOUR LETTER TODAY
MUSIC & SOUND (N)
P BOX 1576, DELHI 6


# సౌరభము

—'ఇది తీసుకోండి' చేతిలోవున్న పూలగుత్తిని ఇవ్వబోయింది.

దాసు మెల్లగా అక్కడ్నుంచి కదిలి వచ్చేశాడు. ఆరాత్రి దాసు తనగదిలో చాలా సేపు ఏడ్చాడు. మరో పదిరోజులకి దాసుకీ, కాలేజీకి వున్న అనుబంధం తెగిపోతుంది, ఫైనలియర్ కావడంచేత పరీక్షలయిపోతే మంజులనుండి దూరంగా పోవలసివస్తుంది.

ఆ రాత్రంతా తెగని ఆలోచనలతో గడిపేశాడు దాసు.

* * *

దాసు నాయర్‌కొట్లో సిగరెట్టు పెట్టె కొంటున్నవేళ పచ్చరంగు కారు అటుగా వచ్చింది.

దాసు చాలా ఆశ్చర్యపోయాడు. అందులో శ్రీనివాసరావు వున్నాడు

అది మంజుల వాళ్ళకారు.

ఆ కార్లో శ్రీనివాసరావెక్కడం భరించలేక పోయాడు దాసు

మంజులకి వున్నకొద్దీ దూరం అయిపోతున్నానని ఫీలయ్యాడు.

ఇంతకాలమూ సుబ్బారావొక్కడే తననీ, తన ఆనందాన్నీ తింటున్నమనిషని అనుకొన్నాడు. కానీ ఇప్పుడు మరొక ప్రత్యర్థి కనిపించడంతో పిచ్చెక్కిన మనిషిలా కసిగా ఆ కారువంక చూశాడు. అప్పటికే ఆ కారు చాలాదూరం వెళ్ళిపోయింది.

రిక్షాలో ఒక ముసలి బొంతివాడు చచ్చిన పెద్ద సొరచేపల్ని తీసుకెళుతున్నాడు. దాసు వాటివంక చూశాడు. అప్పుడతని కళ్ళముందు సుబ్బారావూ శ్రీనివాసరావు కనబడ్డారు.

సుబ్బారావు వెనకగా వచ్చి దాసు భుజంమీద చేయివేసి అన్నాడు.

'ఏం దాసూ! మనకీరోజుతో కాలేజీ ఆఖరు. ఫేర్‌వెల్ పార్టీకూడా ఈరోజే. అవునూ — నీ ప్రేమకథ సక్సెస్ అయినట్టు లేదు. ఐ పిటీ యూ దాసూ!'

దాసు కోపంగా చూశాడతన్ని.

సుబ్బారావు అల్లరిగా నవ్వేసి సైకిల్ మీద ముందుకి వెళ్ళిపోయాడు.

* * *

మూడేళ్ళతర్వాత:

ఆ రోజు — రాజధాని నగరంలో పేవ్‌మెంటుమీద నడుస్తున్న సుబ్బారావు తన ప్రక్కగా అందమైన కారొకటి ఆగడం గమనించి ఆశ్చర్యపోయాడు.

సుబ్బారావింకా ఆశ్చర్యంనుండి తేరుకోక పూర్వమే ఆ యువకుడు 'గెట్ ఇన్ ప్లీజ్' అన్నాడు.

సుబ్బారావు అంతులేని ఆశ్చర్యానికి గురై 'ఏమిట్రోయ్ జోరు'; అయోమయంగా అడిగాడు.

'తర్వాత చెప్తాను. ముందు కారెక్కు.' సుబ్బారావు కారెక్కి కూర్చున్నాడు.

దిక్కడవల్లో అందమైన ఇంటి ముందు కారాపాడు.

'ఇదే మనవుండే ఇల్లు'.

—అందంగా అలంకరించబడ్డ గదిలో కూర్చుని సుబ్బారావు ఆశ్చర్యపోయాడు. కాలేజీలో వెనక బెంచీలో కూర్చుని పాఠాలు విన్న దాసు ఇంతలా పెరిగిపోతాడని కలలో కూడా కూడా అనుకోలేదు. అన్ని సదుపాయాలకీ అందుబాటులో వుండే ఆంధ్ర రాజధాని, హైదరాబాదులో బ్రహ్మచారీ కుర్రాఫీసరు అయిన దాసు ఎంతగా పెరిగిపోయాడో సుబ్బారావు చదివేశాడు.

తను పోజుగా తిరిగి ఇప్పుడు చేస్తుంది టెంపొరరీ పుద్యోగం. అదీ రిట్రెంచ్‌మెంటులో ఎగిరిపోవచ్చు. దాసుని అంత మంచిస్థితిలో చూసినప్పటికీ జెలసీ చెందలేదు సుబ్బారావు.

దాసు బీరువాదగ్గరకి నడిచి అందులోంచి అందమైన సీసాని బయటకితీశాడు. మరో రెండు గ్లాసుల్లో తెచ్చి టీపాయ్‌మీద పెట్టాడు.

సుబ్బారావు ఆ సీసాని చేతిలోకి తీసుకొంటూ 'దీనిఖరీదెంత?' అని అడిగాడు.

'విలువైన వస్తువులకి ధర కట్టడం నాకు చేతకాదు సుబ్బారావ్. స్వర్గానికి తీసుకుపోయే ఈ అమృతానికి ఖరీదు కట్టకు'

సీసామూత తీసి రెండు గ్లాసుల్లోకి సగానికి పైగా వంచాడు. కుర్రాడెవరో తెచ్చిన సోడాపోసి కలిపి చేరోగ్లాసూ అందుకున్నారు.

దాసు కాళీగ్లాసు టేబిల్‌పైన పెడుతూ అన్నాడు.

'నిన్న మంజుల కనబడింది'

'ఈ వూళ్ళోనే వుందట. విన్నాను' సుబ్బారావు గ్లాసు పూర్తిచేసి దాసువంక

చూశాడు. దాసుకి అతన్ని చూస్తే నవ్వొచ్చింది.

'వెధవ! పోజుకి రౌడీవే కానీ నువ్వు బొత్తిగా మందుకి పనికిరావు అవుతుయిపోతున్నావ్' అన్నాడు దాసు

'రేయ్ దాసూ! నన్నవమానించకు. నాకు కోపమొస్తే పిచ్చికుక్కనైపోతాను. ఈ సీసా అంతా పూర్తిచేసికూడా నేను నించోగలను. నీతో మామూలుగా మాట్లాడగలను. కట్టరా దమ్ముంటే పందెం. ఇక్కడ్నుంచి విద్యానగర్ వరకు పరిగెడదాం! అవునూ విద్యా నగరంటే గుర్తొకొచ్చింది. మంజుల కనబడిందన్నావ్! మాట్లాడేవా!' అంటూ మరో గ్లాసు పూర్తిచేశాడు.

'నేను మాట్లాడలేదు. మంజులే మాట్లాడింది.'

సుబ్బారావు పిచ్చిగా నవ్వేడు.

'నాకు తెల్సురా దాసూ! నువ్వు కనబడాలే గాని, ఇంటికికూడా తీసుకెళుతుంది.'

'ఏమిటా తిక్కనాగుడు ?'

'అవునూ నేను రౌడీనికదూ! తిక్కగానే మాటాడతాను. కాదంటే తంతాను. నాకు మంజులగురించి తెలుసుకోవా లనేవీ లేదు. ఐయాం నాట్ ఇన్‌టరెస్టెడ్. నువ్వూ ఆ పిల్లని మరచిపో. లెట్ హర్ గోటూ డాగ్స్'

'మందుమాటలు మాటాడకరా సుబ్బారావూ — నేను కేవలం మంజులకోసమే ఇంతవాణ్ణయ్యాను. ఆరోజు నువ్వన్నావ్— పిడేవన్నా రాజకుమారుడా ? అవి కానీ నేనీరోజు రాజకుమారుణ్ణే. నిన్న నా దీపాన్ని రవీంద్ర భారతిలో చూశాను. నీ వూహ నిజమే. నన్నువాళ్ళింటికి ఆహ్వానించింది.'

'నా మాట వినరా చిట్టితండ్రీ! నీకు చెప్పే స్థితిలో లేన్నా నాయనా! వెధవ మందు తాగించి నీ కుక్కనిచేసి పారేశావ్.'

'నీ ఆరోగ్యం సరిగా వున్నట్టులేదు. పైత్యంగా మాటాడుతున్నావ్. రెస్టు తీసుకో డియర్. నీకు తెలీదుకానీ రేయ్, నే నింతకాలం బ్రతికున్నది మంజులకోసమేరా ఫూల్.'

సుబ్బారావు కారణ రహితంగా ఏడుపు మొదలుపెట్టాడు. సోఫాలో పడుకుని కుళ్ళి కుళ్ళి ఏడ్చాడు. గంట తర్వాత సుబ్బారావు తూలుతూ లేచి నించున్నాడు:

'గుడ్‌నైట్‌రా దాసూ! ఈ రోజు నా జీవితానికి చాలా గొప్పది. నిన్ను చూసి పెద్ద సత్యం తెలుసుకున్నాను— ఆల్‌రైట్ నువ్వు మంజులని కలుపు. రేపిదే వేళకి వస్తాను. విషయాలు చెబుదువుకాని గుడ్ లక్,' అంటూ సుబ్బారావు బయటకు వెళ్ళిపోయాడు.

* * *

—ఆ మేడవంక పరీక్షగా చూస్తూ లోపలికి అడుగుపెట్టాడు దాసు.

—అదే సమయంలో మంజుల గుమ్మంలోకి వచ్చింది.

'హలో ... రండి ... రండి', అంటూ లోపలికి తీసుకెళ్ళింది. మంజుల దాసు కెదురుగా సోఫాలో కూర్చుంది.


'రారనుకున్నాను. వచ్చారు. చాలా సంతోషం' అన్నది మంజుల.

దాసు నవ్వి వూరుకున్నాడు. లోపలి గదిలోంచి ఓ యువకుడు వచ్చాడు.

'మా బావ శంకర్. ఈయన దాసుగారు' అంటూ పరిచయం చేసింది.

క్షమించాలి కొంచెం పనిమీద వెళుతున్నాను. మరోసారి కలుద్దాం' అంటూ వెళ్ళిపోయాడు.

మంజులే అన్నది.



కృష్ణగారు పోయినతర్వాత ఇక్కడి కొచ్చేశాం. మా అన్నయ్య ఇక్కడ పైలట్ ఆఫీసరుగా పనిచేస్తున్నాడు. పరిచయం చేయడానికి అన్నయ్యగానీ, వదిన గానీ ఇంట్లోలేరు. అమ్మని పిలవ మంటారా ?'

'పర్లేదు లెండి ...'.

మంజుల మెత్తగా నవ్వింది.

'మీరు చాలా మారిపోయారు'

'మీరు పూలగుచ్ఛం ఇస్తుంటే భయ పడిన దాసు వేరులెండి.'

బోయ్ ప్లేటులో బిస్కట్స్ ప్లేటు, కాఫీ తీసుకొచ్చాడు.

'ఇప్పుడివన్నీ ఎందుకు ?'

'వెరీ సింపుల్...మరోలా అనుకోకండి.'

'ఏమైనా మాట్లాడండి.'

'మీరే చెప్పాలి విశేషాలు.'

'మీరంటే నాకు చాలా ఇష్టం,' దాసు అనుకోకుండా అనేశాడు. మరంతలోనే కంగారుపడ్డాడు.

'ఎందుకుట?' నవ్వేసింది.

దాసు సిగరెట్టు వెలిగిస్తూ అన్నాడు.

'అలా నవ్వకండి మంజులా! ఈ రోజు నాలోని మరోమనిషి బయటకివచ్చి నిజం చెప్పేస్తున్నాడు నేను మిమ్మల్ని ప్రేమి స్తున్నాను మంజులా! మీ ప్రక్కన నిల బడేందుకు కొన్ని అర్హతలు అవసరంగా గుర్తించి, దాని ప్రకారంగా ఎదిగి మీ ముందు నిలిచాను—మీ ఉద్దేశ్యం తెలుసు కోవాలనే ఇక్కడికొచ్చాను నేను.'

మంజుల కొన్ని నిమిషాలపాటు మాట్లాడ కుండా వుండిపోయింది. మంజుల లేచి నిల

# సౌరభము

బడింది. మెల్లగా లోపలికి నడిచింది.

రెండు నిమిషాలతర్వాత రేడియోగ్రాం ఆన్‌చేసింది కాబోలు పాశ్చాత్య సంగీతం హైవాల్యూమ్‌లో వినబడింది.

అరగంట గడిచింది. కానీ మంజుల బయటకు రాలేదు. దాసుకి ఆమె లోపలికి ఎందుకని వెళ్ళిపోయిందో అర్థంకాలేదు.

రేడియో ఆగిపోయింది.

బోయ్ ఒక చిన్న పుస్తకం తెచ్చి ఇచ్చాడు.

దాసుగారూ !

ఇంకెప్పుడూ నాకు కనబడేందుకు ప్రయత్నించకండి. ప్లీజ్ గెటవుట్.

—మంజుల.

దాసుకి తలతిరిగిపోయి నట్టయింది. ఇక అక్కడ నించోలేక గబగబా నడిచి కారెక్కి స్టార్ట్ చేశాడు.

* * *

దాసుకళ్లు ఎర్రగా వున్నాయి. మొహం వుబ్బింది. జుత్తు చెదిరివున్నది. దాసుకెదురుగ కూర్చుని ఖాళీగ్లాసుని క్రిందపెడు తున్న సుబ్బారావు పరిస్థితీ అదేనూ.

'నన్ను క్షమించు దాసూ! నిన్నూ, నీ నాననూ, నేను, శ్రీనివాసరావూ, మంజుల బావ శంకర్‌గాడూ మొదట్నుంచీ ఏమీ మిగలకుండా తినేశాం. వెధవా! నువ్వస లింత మంచిమనిషిగా ఎందుకు పుట్టా వురా బాబూ !'

'సరిగా మాట్లాడరా సుబ్బారావూ ! నా తల పగిలిపోతోంది. ఈ రోజన్నా నిజం చెప్పి పాపాన్ని కడిగేసుకో. చెప్పరా తొందరగా చెప్పు'

'సిగ్గుపడుతున్నాను దాసూ ! అభ్యంతరం లేదు. నన్ను షూట్‌చేసి పారెయ్. మంజులతో మా ముగ్గురికీవున్న సంబంధం ఏమిటో చెబుతానువిను. స్పష్టంగాకూడా. చేతులు కట్టుకు విను. ఒరేయ్ దాసూ ! మా ముగ్గురు కథానాయకులకు ఒకే కథా నాయిక. దానిపేరు మంజుల. కథ అతి నీచమైంది. కేవలం కామమయం. ఇక్కడ చెప్పను. బూతుకథని అందంగా చెబుదా మని ప్రయత్నం చెస్తున్నాను...'

'సుబ్బారావ్ ...', బిగ్గరగా అరచేడు దాసు అతని కాలరుపట్టుకొని కుదిపేస్తూ.

దాసు కళ్ళనుండి కారుతున్న కన్నీటిలో కసి కనబడుతోంది సుబ్బారావుకి.

'నువ్వు నన్ను చంపేయ్. నర్లేదు. దిగులుపడను. ఇది నిజం—పోనీ మరోనిజం చెప్తాను. మంజుల నిన్ను ప్రేమిస్తోంది దాసూ ! ఈ విషయం నాకు తెలుసు. నా స్వార్థం నన్ను ప్రేరేపించింది. అందుకే ప్లాన్ వేశాను. ఆ కారణంచేతనే నిన్నంత దారుణంగా చంపేశాను. ఆ మంజుల వేరు ఈ మంజులవేరు నిన్ను మోసగించలేక తన ప్రేమని చంపుకొని తప్పనిసరి స్థితిలో నిన్ను అవమానించి పంపేసింది.'

దాసు చేతిలోవున్న గ్లాసుని నేలకేసి కొట్టాడు.

'సుబ్బిగా, నీకు గానీ, శీనుగాడికి గానీ మనుషులుగా బతకడం చేతగాదు. మనని మళ్ళీ మనుషులుగా బ్రతకనివ్వడం కూడా చేతకాదు. రాక్షసుడా ! నాకు బోలెడు జీవితం వుంది. నేను బ్రతకాలి. కనకరేయ్, నువ్వుగానీ నీ మిత్రులుగానీ కనబడకండి. మీ ముఖాలు నాకు కనబడితే బ్రతకలేను. షూట్‌చేసి పారేస్తాను...

'...ప్లీజ్ సుబ్బారావ్ గెట్ అవుట్', దాసు విసురుగా తూలుతూ లోపలి గదిలోకి వెళ్ళిపోయాడు.

సుబ్బారావు అక్కడే నించున్నాడు. లోపలి గదిలోంచి దాసు బిగ్గరగా గుండె పగిలేట్టుగా ఏడుస్తున్నాడు.

'అయాం సారీరా దాసూ ! ఈ కథ నువ్వు అనుకోని విధంగా ముగిసింది. అఫ్ కోర్స్ నేనూ ఈ ముగింపుని ఆలోచించనే లేదు. నన్ను క్షమించరా బాబూ!' సుబ్బారావు కళ్లనుండి జారుతున్న కన్నీళ్ళు ఒత్తుకుంటూ అనుకున్నాడు.

